నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 12
PAGES


- వచ్చే ఎన్నికల్లో వంద సీట్లతో సీఎంగా మళ్లీ కేసీఆర్..
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- వెంకటాపూర్ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

8

## హ్యాట్రిక్ విజయం ఖాయం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

- ఎన్నికల వేళ బీజేపీ గిమ్మిక్కు రాజకీయాలు
- ఇన్నేళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోని కేంద్రం
- రూ.900 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన
- 335.04 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయింపు
- 2018 డిసెంబర్‌లోనే పూర్తయిన స్థల పరిశీలన
- జిల్లాకు కలికితురాయిగా ట్రైబల్ యూనివర్సిటీ
- ఏజెన్సీలో మిన్నంటిన సంబురం

గిరిజన యూనివర్సిటీ కోసం ములుగు గట్టమ్మ వద్ద రాష్ట్ర ప్రభుత్వం 2018లోనే కేటాయించిన స్థలం



# గిరిజన వర్సిటీ కల సాకారం

IV

### ఎట్టకేలకు పదేళ్ల తర్వాత ప్రకటించిన ప్రధాని మోదీ
### మేడారం వనదేవతల పేరిట విశ్వవిద్యాలయం

### కేసీఆర్ సర్కారు కృషి ఫలితం

రాష్ట్ర విభజన హామీల్లో ఒక్కటైన గిరిజన విశ్వవిద్యాలయాన్ని ములుగులో ఏర్పాటు చేయాలని గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీఆర్ఎస్ పోరాటాలు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎన్నోమార్లు విన్నవించినా పట్టని మోదీ సర్కారు.. తీరా ఎన్నికలు సమీపించిన వేళ గిమ్మిక్కులు చేస్తూ తెలంగాణపై ఎక్కడలేని ప్రేమను చూపిస్తున్నది. మొదటినుంచీ 'తెలంగాణ ఏర్పాటు'పై విషం కక్కుతున్న ప్రధాని.. జనం ఓట్ల కోసం సీట్ల కోసం ఎట్టకేలకు ట్రైబల్ యూనివర్సిటీపై ప్రకటన చేశారు. వర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ములుగులో ఐదేళ్ల క్రితం స్థలం కేటాయించి కేంద్రానికి అప్పగించినా తాత్సారం చేస్తూ వచ్చింది తప్ప ఎలాంటి స్పందన లేకపోవడంపై రాష్ట్ర మంత్రులు, ఎంపీలు సమయం వచ్చినప్పుడల్లా నిరసనలు తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ పోరాట ఫలితంగా గిరిజనులకు ఉన్నత విద్య సాకారం కానుండడంపై ములుగు ఏజెన్సీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

- ములుగు, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)



గిరిజన యూనివర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2018లో కేటాయించిన స్థలం వివరాలను కేంద్ర బృందానికి వివరిస్తున్న జిల్లా అధికారులు

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

- కాళేశ్వరం ఆలయాన్ని మరో తిరుపతిగా మారుస్తా..
- 40 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో చేసి చూపించాను
- ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుకర్
- మహదేవపూర్, కాటారం మండలాల్లో కొనసాగిన ప్రజా ఆశీర్వాద యాత్ర

8



కన్నెపల్లిలో పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధుకర్

## రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటేలా

- నేటి నుంచి 13 వరకు యునెస్కో వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ ప్రోగ్రాం

- మధ్య పేజీలో

- వ్యాధులేవైనా చికిత్సకు సర్వం సిద్ధం
- విషజ్వరాల బాధితులకు ప్రత్యేక వార్డు
- చికిత్సలకు ప్రత్యేక వైద్య బృందం
- 44 మందికి అందుతున్న ట్రీట్‌మెంట్
- పెరుగుతున్న ఓపీ కేసులు
- టీ హబ్‌లో ఎలీసా పద్ధతిలో నాణ్యమైన పరీక్షలు
- ఆరోగ్య కేంద్రాల్లోనూ సెల్ కౌంటర్

2





జిల్లా దవాఖానలోని ప్రత్యేక వార్డులో చికిత్స పొందుతున్న రోగులు, టీహబ్‌లో పరీక్షలు చేస్తున్న సిబ్బంది

## జిల్లా దవాఖానలో ఫీవర్ క్లినిక్..

వాతావరణ మార్పులతో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. డెంగీ, మలేరియా కేసులు పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన దవాఖానలో ఫీవర్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి 44 మందికి చికిత్స అందిస్తున్నారు. ఓపీల సంఖ్య పెరుగుతుండగా దవాఖాన సూపరింటెండెంట్ కోడూరి నవీన్‌కుమార్ ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి రోగిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఎప్పటికప్పుడు టీ హబ్‌లో ఎలీసా పద్ధతిలో నాణ్యమైన పరీక్షలు చేయిస్తూ చికిత్స అందిస్తున్నారు. జిల్లాలోని 13 ఆరోగ్య కేంద్రాల్లోనూ ఉచిత పరీక్షలు చేస్తూ చికిత్స అందిస్తున్నామని, పూర్తిస్థాయి వైద్యసేవలు ఉచితంగా అందుతుండగా ప్రైవేట్ దవాఖానలకు వెళ్లి నష్టపోవద్దని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

-జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)